
https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



ఆదివారం / ఏప్రిల్ 02 / 2023

https://vijayamdaily.com

## ఖాకీ వనంలో రా'రాజు'..!

- పకడ్బందీగా ఇల్లెందులో లా అండ్ ఆర్డర్
- గత రెండు సంవత్సరాలలో మూడుసార్లు ప్రశంస పత్రాలు, అవార్డులు
- గతంలో ఎస్సై చేసిన అనుభవం, భారీగా తగ్గిన క్రైమ్ రేట్లు
- పట్టణ మండల ప్రజల ప్రశంసలు అందుకుంటున్న సిఐ



**(తమ్మిశెట్టి-ఇల్లెందు-విజయం న్యూస్)**

ఇల్లెందు సీఐ రాజు పట్టణ మండల ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాడు. రోజురోజుకు తన కర్తవ్యాన్ని చాటిచెబుతున్నాడు. గత రెండేళ్లగా ఆయన ఇల్లందులో బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. గతంలో ఎస్సైగా పనిచేసిన అనుభవం ఉంది ఆయన సేవలను గుర్తించిన డిపార్ట్మెంట్ టేకులపల్లి సిఐగా నియమించింది .తదనంతరం అయినా ఇల్లందులో బాధ్యతలు చేపట్టాడు. ప్రస్తుతం పకడ్బందీగా లా అండ్ ఆర్డర్ అమలు చేస్తూ ఖాకీ వనంలో రారాజుగా ముద్రపడ్డాడు. వరుస చోరీలు సమయంలో కీలక బాధ్యతలు చేపట్టాడు. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజల్లో చెరగని ముద్ర సంపాదించాడు. వరుసగా మూడు నెలల పాటు పట్టణం మండలంలో ఎక్కడో ఒకచోట చోరీలు జరగడంతో పాటు, దొంగల దాడులు జరిగివి వాటి అన్నింటిని పటాపంచలు చేస్తూ తన కర్తవ్యాన్ని సాటి చెప్పాడు. ఎప్పటికప్పుడు ప్రతి వీధి ప్రతి వార్డులో జన చైతన్య సదస్సులు నిర్వహించి దోపిడీ మూకలను కట్టడి చేశాడు. అంతకుముందు పట్టణ మండల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. రాజు సిఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అల్లరి మూకలు దోపిడీ మూకలు దొంగతనం చేసే వ్యక్తులను ఆట కట్టించాడు. ఈ నేపథ్యంలో డిపార్ట్మెంట్ ప్రత్యేకంగా గుర్తించి, ఏడాది నర కాలంలో మూడుసార్లు ఎస్పీ ప్రశంస పత్రాలు అందించారు. ఆయన సేవలను మండల పట్టణ ప్రజలు చేసుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- గతంలో ఎస్సైగా అనుభవం**

ఇల్లందు సీఐ గతంలో ఇల్లందులో ఎస్సైగా విధులు నిర్వహించిన అనుభవం ఉంది. ప్రతి గల్లీలో చోటు చేసుకునే సన్నివేశాలు వ్యక్తులు వివరాలన్నీ ఆయనకు వంట బట్టాయి. అర నిమిషంలో ఫోన్ వస్తే రెండు నిమిషాల్లో స్పందిస్తూ సంఘటన స్థలానికి చేరుకోవడం విశేషం.ఆ విధంగా పట్టణ మండల ప్రజల మనసు స్వర్గం అనడమే కాకుండా





## దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ

- అప్రజాస్వామ్య పాలనకు చరమగీతం పాడాలి
- మోడీ కి రాహుల్ భయం పట్టుకుంది
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడుతుందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేంద్రం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు శనివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రఘునాధపాలెం గ్రామంలోని ఎస్సీ సెల్ అధ్యక్షులు రెంటాల ప్రసాద్ నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యా న్ని కూని చేసే విధంగా అన్ని రకాల దర్యాప్తు సంస్థలను జ్యుడీషియల్ వ్యవస్థను కూడా ఇన్ బ్లెమ్ చేసేందుకు దిగజారిందని విమర్శించారు. ఈ విషయం పై సామాన్య ప్రజలందరూ ఆలోచన చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.




## గ్రామాల్లో సంపద పెంచే దిశగా చర్యలు చేపట్టండి

**గొర్రెల పంపిణీ పథకం రెండవ విడతను ప్రారంభించండి**

**ప్రభుత్వ పథకాలను పకడ్బందిగా అమలు చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశించిన రాష్ట్ర సీఎస్ శాంతికుమారి**

**ఖమ్మం, ఏప్రిల్ 01(విజయం న్యూస్):**

గ్రామాలలో సంపద పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

# గ్రామాల్లో సంపద పెంచే దిశగా చర్యలు చేపట్టండి

మొదటి పేజీ తరువాయి..



శనివారం హైదరాబాద్ నుండి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రెండవ విడత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జి.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఉన్న గొల్లకుర్మలకు, యాదవులకు 75% సబ్సిడితో గొర్రెల యూనిట్ పంపిణీ చేయాలని నిర్ణయించిన సీఎం కేసీఆర్ 2017 లో గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించారని, రాష్ట్ర వ్యాప్తంగా 7.31 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 50 శాతం మొదటి దశలో పంపిణీ పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం రెండవ విడత గొర్రెల పంపిణీ క్రింద పెండింగ్ లో ఉన్న 3.38 లక్షల మంది గొర్రెల యూనిట్ల పంపిణీ జరుగుతుందని అన్నారు. గొర్రెల యూనిట్ వ్యయాన్ని ప్రభుత్వం రూ. 1.25 లక్షల నుంచి రూ. 1.75 లక్షలకు పెంచిందని, వీటిలో 25 శాతం అంటే 43 వేల 750 రూపాయలు లబ్ధిదారుడి వాటా, మిగిలిన ఒక లక్షా 31 వేల 250 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. జిల్లాలో ఉన్న లబ్ధిదారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి లబ్ధిదారుల నుండి వాటా సేకరించాలని మంత్రి తెలిపారు. గొర్రెల కొనుగోలుకు సంబంధించి సమీపంలో ఉన్న మార్కెట్ లను మ్యాపింగ్ చేయడం జరిగిందని, ప్రతి జిల్లా నుంచి సీనియర్ స్థాయి అధికారిని నియమించి గొర్రెలను కోనుగోలు చేయాలని అన్నారు. ప్రతి గొర్రెకు భీమా సౌకర్యం, జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి జిల్లాలో వెంటనే గొర్రెల రవాణా కోసం టెండర్లు చేపట్టాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గొర్రెల కోనుగోలుకు సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కలెక్టర్ ల ఆధ్వర్యంలో పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం కంటి వెలుగు అంశం పై రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 47 రోజుల్లో 97 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 15.65 లక్షల రీడింగ్ కళ్ళద్దాలను పంపిణీ చేశామని, 12.18 లక్షల ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేయగా, జిల్లాలకు 7.4 లక్షల పైగా ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు చేరాయని సీఎస్ తెలిపారు. జిల్లాలకు చేరిన ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలు త్వరితగతిన లబ్ధిదారులకు వారి ఇంటి వద్ద అందించే విధంగా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎస్ సూచించారు. కంటి వెలుగు శిబిరాల నాణ్యత నిరంతరం పరిశీలించాలని, జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 22 వేల 333 మహిళలు పరీక్షలు నిర్వహించి 1132 మంది తదుపరి చికిత్స కోసం రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని, రిఫరల్ ఆసుపత్రిలో అవసరమైన వసతులు కల్పిస్తున్నామని, మహిళలకు పూర్తి చికిత్స ప్రాధాన్యతతో ఉచితంగా అందిస్తామని అన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో 57 రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ఆరోగ్యం మెరుగు పడే అవకాశం ఉందని, జిల్లాలో మెప్మా, మహిళా సంఘాలు, ఏఎన్ఎం, ఆశాలో ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, భవిష్యత్తులో మరిన్ని పి.హెచ్.సి లలో ఆరోగ్య మహిళా కేంద్రాల ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇంటి పట్టాల పంపిణీ కోసం సేకరించి ఖాళీగా ఉన్న భూముల వివరాలను నూతనంగా రూపోందించిన పోర్టల్లో నమోదు చేయాలని, ఈ పోర్టల్ లో నూతన ఎంట్రీలు, ఎడిట్, కన్ఫర్మేషన్ విభాగాలు ఉన్నాయని, తహసీల్దార్లు నమోదు చేసిన వివరాలు ఆర్డిఓ ధృవీకరించాలని, ఈ ప్రక్రియ మూడు రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ అంశానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58, 59, 76, 118లకు సంబంధించి పురోగతిపై సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 సంబంధించి పెండింగ్ పట్టాల పంపిణీ వారం రోజులో పూర్తి చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కు సంబంధించి క్రమబద్దికరణ రుసుము వసూలు పై శ్రద్ధ వహించాలని త్వరితగతిన రుసుం వసూలు పూర్తి చేసి పట్టాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 58,59 కింద దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించాయని, కటాఫ్ తేదీ 2020 జూన్ 02 వరకు పొడగించి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు ఉందని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 లో తిరస్కరణ కు గురైన దరఖాస్తులు మరో సారి రివ్యూ చేసుకోని నూతన నిబంధనల ప్రకారం అర్హత సాధించే వారికి సమాచారం అందించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల కేటాయింపులో మంచి పురోగతి ఉందని సీఎస్ అభినందించారు. ఏప్రిల్ 15 నాటికి లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్ లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా రెవిన్యూ అధికారి అర్. శిరీష, జాయింట్ డైరెక్టర్, పశు సంవర్ధక శాఖ వేణు మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. మాలతీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. వెంకటేశ్వర్లు, ఖమ్మం, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కె. శ్రీరామ్, వైరా, మధిర మున్సిపల్ కమీషనర్ లు అనిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఖాకీ వనంలో రా'రాజు'..!

మొదటి పేజీ తరువాయి..

అభిమానాలను సంపాదించుకున్నాడు. ఇది గుర్తించిన జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా ఆయన అభినందించి అవార్డులతో పాటు ప్రశంసా పత్రం అందించారు.

## - భారీగా తగ్గిన క్రైమ్ రేట్లు

ఇల్లందులో ఒకప్పుడు క్రైమ్ రేట్స్ ఎక్కువగా ఉండేవి. అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువ జరుగుతుండేవి. చిరు వయసులోనే గొడవలు పాల్పడుతూ, అలజడి సృష్టించేవారు .ఇప్పుడు అవన్నీ కనుమరుగైపోయాయి. ఎక్కడ నలుగురు కనబడ్డా. వివరాలు తెలుసుకునే స్టేషన్ పిలిపించడం సిఐ రాజు వంతు అయింది. యువత బయట తిరగడానికి భయపడుతున్నారు. బెల్టు వైన్ షాపుల్లో తాగడానికి జంకుతున్నారు. రౌడీషీటర్ల విషయానికొస్తే ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూ వారి వెంట నీడల వెంటపడుతున్నారు. ఈ పరిణామాలన్నీ పట్టణ ప్రజలకు చూడముచ్చటగా కనిపిస్తుంది. అందుకే ఇల్లెందు సీఐని రాజుగా కాకుండా రారాజుగా అభిమానం సొంతం చేసుకున్నారు. రాబోయే కాలంలో మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఖాకీ వనంలో ఎదురులేని వ్యక్తిగా సిఐ రాజు పట్టణ మండల ప్రజలు కనిపించనున్నాడు.



# దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ

మొదటి పేజీ తరువాయి..

రాహుల్ గాంధీ పై వేసిన అనర్హత వేటు చాలా అక్రమం, అన్యాయమని, ఈ విషయాన్ని ప్రపంచంలో ఉన్న ప్రజా సంఘాలు, మేధావులు అందరూ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు రాహుల్ గాంధీ మాట్లాడింది కర్ణాటకలోని కోలార్ లో అయితే కేసు దాఖలైంది గుజరాత్ లోని సూరత్ చీఫ్ జ్యుడిషియల్ జరిగిన ఈ మేజిస్ట్రేట్ కోర్టులో అని తెలిపారు. కర్ణాటకలో వ్యవహారం పై గుజరాత్ లోని సూరత్ పరిధిలోకి రాని వ్యవహారమన్నారు. పార్లమెంట్ లో ఆదాని అవినీతిని పదేపదే ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారని, మోదీ నియంతృత్వ నిరంకుశ చర్యలకు భయపడేది లేదని ఆదానీ ఆర్థిక అవకతవకలపై జేపీసీ వేసి తీరాలన్నారు ఇట్టి విషయాన్ని ప్రతిపక్ష పార్టీలన్నీ ఖండిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రపంచ కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద అదానీ స్కాంపై విచారణకు మోడీ ఎందుకు భయపడుతున్నారని, దేశ చరిత్రలోనే అప్రజాస్వామిక పాలన కొనసాగుతున్నదని అన్నారు. గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న సొంత పార్టీ నేతలపై విచారణ చేయించి మంత్రులను సైతం జైలుకు పంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. రాహుల్ గాంధీకి రెండేండ్ల జైలు శిక్ష విధించడం, మరునాడే లోక్సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం పథకం ప్రకారమే జరిగిందన్నారు. 2019 కర్ణాటక ఎన్నికల్లో రాహుల్ గాంధీ దొంగలకు మోదీ అని పేరు ఎలా వచ్చిందని నీరవ్ మోదీ, లలిత్ మోదీ పేర్లను ప్రసంగించారు తప్ప, మోదీలందరూ దొంగలే అని తన ప్రసంగంలో ఎక్కడా అనలేదన్నారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు పరువునష్టం కేసులో ఎవరికి శిక్ష పడలేదన్నారు. పార్లమెంట్లో అదానీ అవినీతిని ప్రశ్నించినందుకే రాహు ల్ గాంధీపై అనర్హత వేటు వేశారన్నారు. మోదీ చర్యలకు భయపడేది లేదని, ఆర్థిక అవకతవకలపై జేపీసీ విచారణ చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, ఎంపిటిసి తేజావత్ వెంకన్న,రఘునాథ పాలెం మండల బాధ్యులు భూక్యా బాలాజీ, బిహెచ్ రబ్బానీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రెంటాల ప్రసాద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, కొంటేముక్కుల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలురి రవికుమార్, ఖమ్మం నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ కూరపాటి మధు,మండల ముఖ్య నాయకులు బోడ తావుర్య నాయక్, నూనవాత్ హరిసింగ్,మాధం శెట్టి హనుమంతరావు, ఇర్జాల కృష్ణ, భూక్యా వెంకన్న, అలస్యం సూరయ్య, బానోత్ మోహన్, బోడ లక్పతి,తేజావాత్ నవీన్, కృష్ణ ప్రసాద్, భూక్యా బిక్షం, అంతోటి శివ,నర్సింహా రావు, తది తరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసానికి మరేది సాటిరాదు



## – మహ్మద్ అబ్దుల్ ఖవీ

**ఖమ్మం, ఏప్రిల్, 1(విజయంన్యూస్):**

ఆధ్యాత్మిక ఆనందానికి, ఆరోగ్య జీవనానికి రంజాన్ అద్భుత మాసమని, దీనికి సాటి మరొకటి లేదని తెలంగాణ రాష్ట్ర దీని మదర్సాల సలహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖవీ అన్నారు. రంజాన్ నెలలో చేసే పుణ్య కార్యాలు.. సోదర భావం.. ఉపవాసాలు.. ఆహార నియమాలు పూర్తిగా అలవర్చుకోవడం ద్వారా మనిషి సంపూర్ణ జీవితాన్ని ఆస్వాదించగలుగుతాడని అభిప్రాయ పడ్డారు. నగర శివారు గొల్లగూడెంలోని ఇదారా తాలీముల్ ఇస్లాం మదర్సాలో శనివారం ఖత్మే ఖురాన్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అబ్దుల్ ఖవీ ముఖ్య అతిథిగా హాజరై, ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. రంజాన్ మాసంలో చేసే ప్రతి దైవ కార్యానికి ఏడు రెట్ల పుణ్య ఫలం లభిస్తుందని, ఇంతటి మహత్తర మాసాన్ని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. పేద, ధనికులు, స్వల్ప కాలిక రోగులు సాకులు చూపి ఉపవాసాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. యువకులు నిష్టతో నమాజ్, ప్రార్థనల్లో భాగస్వాములు కావాలని, చెడు వ్యసనాలకు చరమగీతం పాడాలని హితబోధ చేశారు. సమస్త మానవాళి కోసం అవతరించిన పవిత్ర గ్రంథం ఖురాన్ చదవడం.. వినడం.. నేర్చుకోవడానికి సమయం కేటాయించాలని కోరారు. ముస్లింలు అధికంగా నివాసముండే ప్రాంతాల్లో మొహల్లా కమిటీలు ఏర్పాటు చేసి, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని మహ్మద్ అబ్దుల్ ఖవీ సూచించారు. ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం వినడం కోసం నగర ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం అర్థరాత్రి దాటే దాకా కొనసాగి.. ఆయన చేసిన దువాతో ముగించారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖవీ ని తాలిముల్ ఇస్లాం మదర్సా ట్రస్టు సభ్యులు, నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ, ముఫ్తీ జలాలుద్దీన్‌లు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులో మందుల కొనుగోలుపై రాయితీ కల్పించాలి

## డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ ఏడికి ఖమ్మం ప్రెస్ క్లబ్ వినతి



**ఖమ్మం ఏప్రిల్ 1(విజయం న్యూస్):**

మెడికల్ షాపులలో మందుల కొనుగోలుపై 20 శాతం మేర రాయితీ కల్పించాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రతినిధుల బృందం ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.శనివారం నూతన కలెక్టరేట్ లో ఏ డి జి. ప్రసాద్ ను జర్నలిస్టుల బృందం కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు ప్రభుత్వానికి ఆటు ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు , వార్త సేకరణలో భాగంగా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటుపడే ఫోర్త్ ఎస్టేట్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు రాయితీ రూపేనా చేయూతను జనరల్ మెడికల్ షాపులు, ప్రైవేట్ ఆస్పత్రిలో ఉన్న మెడికల్ షాపులలో 20 శాతం రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో టి యు డబ్ల్యూ జే ( టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సూచన మేరకు జర్నలిస్టుల శ్రేయస్సు కోసం అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. ప్రసాద్ స్పందిస్తూ... వార్త సేకరణలో భాగంగా జర్నలిస్టులు నిరంతరం పనిచేస్తూనే ఉంటారని, వారి ఆరోగ్య పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అన్ని మెడికల్ షాపులలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు రాయితీ కల్పించేందుకు తప్పకుండా కృషి చేస్తానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి.జె.ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు టీ ఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, సహాయ కార్యదర్శి లు జీవన్ రెడ్డి, పానకాలరావు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ప్రజా జ్యోతి శ్రీనివాస్, వేల్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిత్యం అండగా ఉంటుంది

## రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి



**కామేపల్లి ఏప్రిల్ 01(విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ నిత్యం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం రామకృష్ణాపురం యూత్ కాంగ్రెస్ నాయకుడు గండు సాగర్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న పరామర్శించారు. ఈ సందర్భంగా సాగర్‌కు మనోధైర్యం కల్పించి, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామచంద్రనాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య లాలు నాయక్, బండి నరసింహారావు, నల్లమోతు వెంకట నరసయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, ముక్తి సాంబశివరావు, మాలోతు బావుసింగ్, ఆలోతు శివ, ఆలోతు మోహన్, అజ్మీర రమేష్, టిడిపి నాయకులు అజ్మీర్ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఆర్టీసీ ఉద్యోగులు

## దివంగత శివరామకృష్ణ చిత్రపటానికి నివాళులు

**(ఖమ్మం-విజయం న్యూస్)**



రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయి పుత్రశోకంతో ఉన్న మేడేపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ పోతునూక నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగులు పరామర్శించారు. శనివారం మధ్యాహ్నం మేడేపల్లి లోని నాగేశ్వరరావు ఇంటికి వెళ్ళిన ఆర్టీసీ ఉద్యోగులు దివంగత శివరామకృష్ణ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. చేతికొచ్చిన కొడుకు అకాల మరణంతో కన్నీరు పెట్టిన నాగేశ్వరరావును ఆర్టీసీ ఉద్యోగులు ఓదార్చారు. బాధాకరమైన ఈ సమయంలో కుమారుడి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,మనోధైర్యం కలిగి ఉండాలని ఆయన కు సూచించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో అధ్యక్ష, కార్యదర్శులు సిరిపురపు సీతారామయ్య, గుండు మాధవరావు నాయకులు గుగ్గిళ్ల రోశయ్య, పగిళ్ళపల్లి నరసింహారావు, బుగ్గవీటి లింగమూర్తి, బొడ్డు ఉపేందర్, ఎ.కిరణ్, బి.ఉపేంద్రయ్య, కాసిరాజుగూడెం ఉపేందర్, షేక్ మీరా పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

## – పార్టీ నేతల నడుమ గోదామును తెరిచిన కలెక్టర్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):-**

ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ వెనుక భాగాన ఏర్పాటుచేసిన ఇవిఎం గోడౌన్ ను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. ఇసిఐఎల్ నుండి 2,197 వివి ప్యాట్స్ జిల్లాకు చేరినట్లు, వాటిని భద్రపరచుటకు గోడౌన్ తెరచినట్లు ఆయన అన్నారు. వివి ప్యాట్ లను స్కాన్ చేసి భద్రపరచాలన్నారు. గోడౌన్ లోపల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అగ్నిమాపక పరికరాలు పనిచేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి అబ్దుల్ రంజాన్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సిపిఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్సిపార్టీ ప్రతినిధి ఎస్కె తాజోద్దీన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మర్రి శ్రీనివాస్, టి.డి.పి పార్టీ ప్రతినిధి ఎన్.రాంబాబు అధికారులు తదితరులున్నారు.

ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



# సింగరేణి జెవిఆర్ఓసి లక్ష్యాలను అధిగమించాం: జిఎం రమేష్

- 2022-2023 సింగరేణి జేవిఆర్ఓసి లక్ష్యాలను చేరుకుంది
- సింగరేణి ఉద్యోగుల సౌకర్యార్థం కిష్టారం ప్రాంతంలో 55 ఎకరాలలో 80 కోట్ల నిర్మాణం చేపడతాం
- సత్తుపల్లి జేవిఆర్ ఓసి పరిధిలోని సింగరేణి నుంచి డెవలప్మెంట్ నిధులు డిఎంఎఫ్టి 60 కోట్లు అభివృద్ధికి అందజేశారు
- సత్తుపల్లి పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం సింగరేణి హాస్పిటల్ నిర్మాణం, సింగరేణి మెడికల్ క్యాంపులు పెంచుతాం
- లారీ యాజమాన్యాలకు 7 లక్షల టన్నులు రవాణా సౌకర్యం కల్పించాం
- సింగరేణి ప్రభావిత ప్రాంతం వెంగళరావు నగర్ లో 120 ఇల్లలు మరమ్మత్తులు పూర్తి చేశాం

**సత్తుపల్లి ఏప్రిల్ 1 (విజయం న్యూస్) :**

సత్తుపల్లి పరిధిలోని జే వి ఆర్ ఓ సి గత సం" 2022-2023. లక్ష్యాలను చేరుకున్నట్లు, సత్తుపల్లి జేవిఆర్ఓసి 100 లక్షల టన్నులు, కిష్టారం బోసి 20 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకున్నామని సింగరేణి జిఎం జక్కం రమేష్ తెలిపారు, పట్టణ పరిధిలోని స్థానిక సింగరేణి కాలరీస్ గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సర లక్ష్యాలను పూర్తి చేశామని, సింగరేణి వచ్చే ఏడాది 2023-2024. కు జేవిఆర్ఓసికి 100 లక్షల టన్నులక్ష్యంగా, కిష్టారం ఓసి కి 20 లక్షల టన్నుల ఉత్పత్తిని టార్గెట్ గా ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, సింగరేణి ఓసీ పరిసర ప్రాంతాలలో డెవలప్మెంట్ నిధులు కింద ఇప్పటికే 60 కోట్ల రూపాయల కేటాయించామని, రేజర్ల రోడ్డు నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి శాఖకు అందించామని ఆరునెలల వ్యాధిలో ఇది పూర్తి చేస్తామని, సింగరేణి ఉద్యోగుల సౌకర్యార్థం కిష్టారం పరిసర ప్రాంతాలలో 55 ఎకరాలలో 80 కోటర్సుల నిర్మాణం చేపడతామని, సత్తుపల్లి పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం సింగరేణి హాస్పిటల్ నిర్మాణం చేపడతామని పరిసర ప్రాంత ప్రజలకు మరిన్ని క్యాంపులను అందజేస్తామన్నారు, కిష్టారం ఓసి లో జి 8, జి 9 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి 13 లక్షల టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు, సింగరేణి ప్రభావిత ప్రాంతమైన వెంగళరావు నగర్ కాలనీ ఇల్లు మరమ్మత్తులను ఇప్పటికే 120 ఇళ్ళు పూర్తి చేసామని, త్వరలో కిష్టారం ఎన్టీఆర్ నగర్ దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు, సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారంలో లారీ యజమానుల కోరిక మేరకు 7 లక్షల టన్నులు రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఇప్పటికే సింగరేణి రైల్వే నిర్మాణం పూర్తి చేసామని, ఇదే లక్ష్యాలతో వచ్చే ఏడాది మరింత అభివృద్ధి సాధిస్తామని, సత్తుపల్లి పరిసర ప్రాంత అభివృద్ధికి మరికొన్ని మరింత నిధుల అందజేస్తామని ఆయన తెలిపారు, అనంతరం లక్ష్యాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగులందరికీ సీట్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగరేణి జేవిఆర్ఓ సి పిఓ వెంకటాచారి, కిష్టారం ఓసి పిఓ, నరసింహారావు,ఓసి వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ప్రభుదాస్, పలువురు వివిధభాగాల ఇంజనీర్లు ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల జాగ్రత్తలు తీసుకొండి

## ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకోవాలి

## విద్యుత్ శాఖాధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 1(విజయంన్యూస్):**



విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో అన్నారు. ట్రాన్స్ కో ద్వారా 132కెవి ఖమ్మం నుండి ఆర్టీఎస్ఎస్ (సీతారాంపట్నం) వరకు ఖమ్మం, కూసుమంచి లకు విద్యుత్ పంపిణీ నిమిత్తం హై టెన్షన్ లైన్ 1976 లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత విద్యుత్ చట్టం 1956 లోని 80వ రూల్ ప్రకారం హై టెన్షన్ లైన్లకు కనీస క్లియరెన్స్ పాటించాలని సంబంధిత ప్రాంతాల ప్రజలకు కలెక్టర్ సూచించారు. కారిడార్ కు 132కెవి హై టెన్షన్ లైన్ కు టవర్ మధ్య నుండి ఇరువైపులా13.5 మీటర్ల కనీస క్లియరెన్స్ పాటించాలని, అదేవిధంగా హారిజంటల్ కనీస క్లియరెన్స్ గా 2.9 మీటర్లు, వర్టికల్ కనీస క్లియరెన్స్ గా 4.6 మీటర్లు పాటించాలని ఆయన తెలిపారు. కనీస క్లియరెన్స్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి నిర్మాణాలు, కార్యకలాపాలు చేపట్టకూడదని, ప్రమాదాలు జరగకుండా, ఆస్తి ప్రాణ నష్టం వాటిల్లకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యతం రద్దు అప్రజాస్వామికం



- విలేకర్ల సమావేశంలో మధిర కాంగ్రెస్ నేతలు

**(ఖమ్మం/మధిర-విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటం హేయమైన చర్య అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, మండల కాంగ్రెస్ ఇంచార్జ్ పెంద్ర అంజయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే టిపిసిసి అధ్యక్షుడు యనముల రేవంత్ రెడ్డి శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు ఇంటింటి ప్రచారం చేపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయాల్లో కక్షపూరిత వాతావరణాన్ని సృష్టిస్తుందని విమర్శించారు. హైకోర్టుకి పోయే అవకాశం ఉన్న కూడా రాత్రికి రాత్రి అనర్హత వేటు వేయటం దుర్మార్గం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉన్న గాంధీ కుటుంబంపై కక్షపూరితంగా ప్రధానమంత్రి మోడీ వ్యవహరించడం దిగుజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం దేశం కోసం అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. కక్ష పూర్వకంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, మధిర నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అదంకి రవికుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ వెంకటరమణనాయక్, సోషల్ మీడియా మధిర నియోజకవర్గం ఇంఛార్జి షేక్ జహంగీర్, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నిడమానూరి వంశీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంపా వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య మండల సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు మాగం ప్రసాద్, కోటా డేవిడ్, మోదుకు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, తదితరులు పాల్గొన్నారు.



**ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య**

**కూసుమంచి, ఏప్రిల్ 1(విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటం హేయమైన చర్య అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మట్టె. గురవయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు. బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి హాఫీజుద్దీన్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హాఫీజుద్దిన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ ఏఐసీసీ, టిపిసిసి పిలుపు మేరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు ఇంటింటి ప్రచారం చేపడుతున్నట్లు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయాల్లో కక్షపూరిత వాతావరణాన్ని సృష్టిస్తుందని విమర్శించారు. హైకోర్టుకి పోయే అవకాశం ఉన్న కూడా రాత్రికి రాత్రి అనర్హత వేటు వేయటం దుర్మార్గం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉన్న గాంధీ కుటుంబంపై కక్షపూరితంగా ప్రధానమంత్రి మోడీ వ్యవహరించడం దిగుజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం దేశం కోసం అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. కక్ష పూర్వకంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు. కొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు వినోద, గొరీళ్ళ పాడు తండా మాజీ సర్పంచ్ బాబు నాయక్, పాలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకటరమణ, సైదానాయక్ తదితరులు హాజరైయ్యారు.

# నేడు టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**సత్తుపల్లి ఏప్రిల్ 1 (విజయం న్యూస్):**

సత్తుపల్లి మండల పరిధిలోని 11 గ్రామపంచాయతీలు పరిధిలో ఏర్పాటుచేసిన మొదటి ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా హాజరవ్వాలని సభ వేదిక సత్తుపల్లి మండలం గంగారం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ గ్రామాలలో సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించి, గ్రామ గ్రామాన ప్రజాభిప్రాయం మేరకు ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఖమ్మం జిల్లా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,బండి పార్థసారథి రెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ నామ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తాతా మధు, జిల్లా ముఖ్య నాయకులు హాజరవుతారు ఆయన తెలిపారు, ఈ సమ్మేళనంలో గ్రామ గ్రామాన ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు అవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు మమహేశ్వరరావు,జడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామారావు, సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, శ్రీ లపురెడ్డి హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు తుంబురు కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, గోగులముడి బాలాజీ, కొండపల్లి రమేష్ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

## మండల ఇన్చార్జ్ ఖమ్మం నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు

**కామేపల్లి ఏప్రిల్ 1(విజయం న్యూస్)**

బీజేపీ నేతృత్వంలో ఖూని చేయబడుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి, మండల ఇంచార్జ్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు సూచించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ టి పిసిసి.సిఎల్పి పిలుపు, మేరకు శనివారం పాత లింగాల గ్రామంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై బీజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గుజరాత్ సూరత్ కోర్టులో 2021లోనే రాహుల్ గాంధీ పై విచారణ ముగిసిందని ఉద్దేశపూర్వకంగా మళ్ళీ 2022 లో పిటిషనర్ పుర్నేష్ మోడీ రాహుల్ గాంధీ ని మళ్ళీ కోర్టుకి పిలిపించాలని అప్పుడున్న జడ్జీ ను కోరడంతో ఇన్ని సార్లు ఒక వ్యక్తిని విచారణ పేరిట పిలవడం వేదింపులు కిందకు వస్తుందని అది నేరమని సదరు జడ్జీ పిటిషనర్ కి చెప్పడం జరిగిందని అన్నారు. అయితే పూర్నేష్ మోడీ హైకోర్టు కి వెళ్లి స్టే తెచ్చుకొని కొన్నాళ్లపాటు ఆగి ఎప్పుడైతే రాహుల్ గాంధీ పార్లమెంట్లో మోడీ అక్రమాలపై, అదాని ఆస్తులపై ప్రశ్నించడం మొదలు పెట్టారో మళ్ళీ కేస్ ను ప్రారంబించి వెను వెంటనే విచారణ రెండు ఏండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు రావడం జరిగిందని తెలిపారు. దేశంలో ప్రధాన ప్రతి పక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ను దెబ్బతీయాలని ఆ తర్వాత చిన్న పార్టీలను వినాశనం చేసి దేశంలో రాజ్యాంగాన్ని అంతం చేసి మోడీ అదానీల రాజ్యాంగం తీసుకురావాలని మోడీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, విద్వేషాలు



తొలగిపోయి ప్రేమానురాగాలు పెరిగి దేశమంతా ఒకతాటిపై ఉండి దేశాబివృద్ధి జరగాలనే ఆకాంక్షతో ఏఐసిసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. హిడెన్బర్గ్ అనే సంస్థ ఆదాని యొక్క ఆస్తులు ఏవిధంగా డొల్ల కంపెనీలతో కృత్రిమంగా సృష్టించ బడ్డది దానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏవిధంగా సహకరించింది. ఇలాంటి అనేక అంశాల మీది నివేదిక తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సొమ్ము దోపిడీ గురించి రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయందోలనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారని అన్నారు. ఈ రోజు మోడీ నాశనం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి రాహుల్ గాంధీ కుటుంబం తమ రక్తాన్ని చిందించిందని ఈ కుటుంబం భారత దేశ ప్రజల గొంతులను పెంచింది మరియు తర తరాలుగా సత్యం కోసం పోరాడిందని తెలిపారు. ప్రధానమంత్రి, కేబినేట్ మంత్రులు, మొత్తం వ్యవస్థ కలిసి ఒక వ్యక్తిని కాపాడటానికి ఇంతగా ఎందుకు ప్రయత్నిస్తున్నరనేది ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్టీలకతీతంగా ప్రజాస్వామ్యవాదులు జర్నలిస్టులు అందరూ ఒకే తాటిపై ఉండి దేశ ప్రజాస్వామ్యన్ని కాపాడుకోవాలని కోరారు...రాష్టంలో కేసీఆర్ దేశంలో మోడీ రాచరిక పాలన చేస్తున్నారని అన్నారు. మోడీ రాజ్యంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని వాటికున్న స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తున్నారని ఆరోపించారు.పదవి ప్రజలు అన్ని గమనిస్తున్నారని నియంతృత్వాన్ని గద్దె దింపడం ఖాయమని ఆయన అన్నారు. మీడియా సోదరులు వాస్తవాలని ప్రజలకు తెలియపరచి ప్రజా స్వామ్యాన్ని కాపాడటంలో తమ వంతు ప్రయత్నం చేయాలనీ అన్నారు, ...మాయ మాటలు చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపి అదాని అంబానీ ల ఆస్తులు పెంచే పనిలో నిమగ్నమైందని అన్నారు. దానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో మా అగ్ర నేత రాహుల్ గాంధీని కక్ష పూరితంగా పార్లమెంట్లో కి రాకుండా సభ్యత్వం రద్దు చేయించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సృష్టించిన జాతి సంపదను మోడీ తన స్నేహితులకు ధారా ధతం చేస్తున్నారని ఆరోపించారు, ఇలాంటి నియంతకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు అనంతరం సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులుగింజల నరసింహారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్ల పూడి రాంబాబు ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తిసాంబశివరావు,సర్పంచ్ కిన్నెర నాగయ్య ఉప సర్పంచ్ బానోతు బాబు మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, చామంతుల విశ్వనాథం, చెరుకుమల్ల బుచ్చయ్య, ఎరుకల రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆ లోతు శివ, మాలోతు బావుసింగ్, ఆలోతు మోహన్, మా లోతు ప్రేమ్ కుమార్ లావుడియా వినోద్, సురేష్ బానోతు దేవయ్య. బావుసింగ్ దితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు ఆధారిత భీమా కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి ఏప్రిల్ 1 (విజయం న్యూస్):**

నియోజకవర్గంలో పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల్లో సాయంత్రం ఒక్కసారిగా ఆకాశమంత మేఘావృతమై ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో అకాల వర్షం సంభవించగా గ్రామాలలో మామిడి చెట్లు విరిగిపోవడం, చేతికి వచ్చిన పంట మామిడికాయలు రాలిపోవడం మామిడి రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. పెనుబల్లి మండలంలో ఈ అకాల వర్షం కారణంగా నష్టపోయిన మామిడి రైతుల తోటలను, రాలిపోయిన మామిడికాయలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అంతే కాకుండా కొన్నిచోట్ల కూరగాయలు, మొక్కజొన్న పంట నష్టం సంభవించగా రైతులను పరామర్శించి, రాష్ట్ర ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందే విధంగా సహకరిస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు యంత్రాంగం సంయుక్తంగా పనిచేసే పంట నష్టం జరిగిన వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదికను పంపాలని వారికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సూచించారు. ఆకస్మికంగా సంభవించిన అకాల వర్షం రైతుల పాలిట పెను విషాదంగా మారిందని, పంట నష్ట విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, యంత్రాంగంతో పంట నష్ట నివేదికను తయారుచేసి త్వరలోనే రైతులని ఆదుకునే విధంగా చూస్తామని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హామీ ఇచ్చారు, నష్టపరిహారం చెల్లిస్తామని, కెసిఆర్ ప్రభుత్వ రైతు ప్రభుత్వం అని కాబట్టి రైతులకు ఎటువంటి నష్టం కలిగించమని అన్నారు. కేంద్ర



ప్రభుత్వం రైతులకు రైతు ఆధారిత భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, చైర్మన్ కూసంపూడి మహేష్ ,శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, భీమిరెడ్డి వెంకటరెడ్డి, కనగాల వెంకట్రావు, వివిధ మండల వ్యవసాయ శాఖ అధికారులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భూనిర్వాసిత రైతు అండగా ఎమ్మెల్యే సండ్ర..

**సత్తుపల్లి ఏప్రిల్ 1 (విజయం న్యూస్) :**

మండలం పరిధిలోని యాతాలకుంట గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 78 లో గల 47.03 ఎకరాల భూమిని రైతు తమ భూమిని ప్రాజెక్టులో కోల్పోగా ప్రభుత్వం నుండి సీతారామ ప్రాజెక్టులో నిర్వసితులైన రైతులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం రాపోగా రైతులు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకురాగ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దానిపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా కలెక్టర్, ప్రభుత్వంతో రైతు సోదరుల ఆవేదన తెలిపి వారికి తగిన న్యాయం జరిగే వరకు వారి వెంటే నిలిచి 78 సర్వేలో గల 47 ఎకరాల మూడు కుంటలకు ఎకరాకు 10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వము నుండి మంజూరు చేయించారు. మంజూరు పట్ల హర్షం వ్యాక్తం చేస్తూ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి కృతజ్ఞతా భావంతో రైతు సోదరులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సండ్ర ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## గరిడేపల్లి యుపిఎస్ పాఠశాలలో కిషోర బాలికల శారీరక, మానసిక పెరుగుదలపై అవగాహన సదస్సు

**కామేపల్లి ఏప్రిల్ 01 (విజయం న్యూస్)**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం గరిడేపల్లి యుపిఎస్ పాఠశాల ప్రాంగణంలో ఉన్నటువంటి అంగన్వాడీ సెంటర్లలో కిషోర బాలికల శారీరక, మానసిక పెరుగుదల పై పోషక ఆహారం గురించి అవగాహన కల్పించే కార్యక్రమంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల శారీరక మానసిక ఎదుగుదలకు సరైన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అలాంటప్పుడు మాత్రమే బాలికలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు దేవా సింగ్, బి శ్రీనివాస్ రావు ,అంగన్వాడి టీచర్లు జమున, బుజ్జి ఆయాలు, బాలికలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుకు నష్ట పరిహారం చెల్లించాలి

**ఏన్కూరు, ఏప్రిల్ 1 (విజయం న్యూస్)**

ఇటీవల కురిసిన వర్షాల వల్ల చేతికొచ్చిన మొక్కజొన్న పంట పూర్తిగా నష్టం జరిగిందని, నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 20 వేల నష్టపరిహారం చెల్లించాలని నియోజకవర్గ నాయకులు రాందాస్



నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలో ని కేసుపల్లి, తూతకలింగన్నపేట గ్రామాల్లోని మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్ట పరిహార నమోదు సక్రమంగా జరగటం లేదని అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే ప్రకటించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం లో ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం కార్పొరేటర్ దుద్దుకూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్,, నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, ఆనంద్ ప్రసాద్ తాళ్లూరి నరసింహారావు గుర్రం రవి అయోధ్య వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ నీటి సమస్యను పరిష్కరించాలి..

- అభివృద్ధిపై పర్యవేక్షణ జరగాలి
- మిషన్ భగీరథ నీళ్ల సమస్యలు పరిష్కరించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**మణుగూరు ఏప్రిల్ 1( విజయం న్యూస్)**




పినపాక నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై పర్యవేక్షణ జరగాలని,నిధులు దుర్వినియోగం అయితే సహించేది లేదని అభివృద్ధి పనుల నిర్మాణంపై క్వాలిటీ పర్యవేక్షణ జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం సిపిఎం కార్యాలయంలో పాయం నరసింహారావు అధ్యక్షతన నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల 50 కోట్లకు పైగా నిధులు నియోజకవర్గ అభివృద్ధి కొరకు విడుదలైన విషయం తెలిసిందే అన్నారు . అభివృద్ధి పేరుతో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని అధికారులు కోరారు కోట్లాది రూపాయలు నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ప్రకటించారన్నారు. పారదర్శకంగా గ్రామాల అభివృద్ధి కొరకు ఉపయోగించాలన్నారు .నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. గత 15 రోజులుగా నియోజకవర్గంలో మిషన్ భగీరథ మంచినీళ్ల నామమాత్రంగా సరఫరా జరుగుతుంద న్నారు, మంచినీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ నీళ్లు అందించాలన్నారు ,నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల సమస్య ఉన్నదన్నారు, మిషన్ భగీరథ నీళ్లు రాని గ్రామాలు అనేకం ఉన్నాయి అన్నారు, ఆ గ్రామాలకు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రత్యేక చొరచూపాలన్నారు.2018 నుండి బూర్గంపాడు మండలంలో సారపాకకు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు, అనేక ఆదివాసి గ్రామాల్లో దళిత గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు ,మిషన్ భగీరథ పథకం వలన ప్రత్యామ్నాయ నీటి వనరులు అంతరించి పోయాయన్నారు ,వెంటనే సమస్య ఉన్న గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు అందేలా చూడాలని అధికారులు కోరారు .వేసవిలో ప్రజలకు మంచి సమస్య లేకుండా ప్రత్యేక చొరవతో మిషన్ భగీరథ నీళ్లు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ,గద్దెల శ్రీనివాసరావు, కోడిశాల రాములు, పాయ నరసింహారావు, బత్తుల వెంకటేశ్వర్లు, కొమరం కాంతారావు, సత్రపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ

**తల్లాడ ఏప్రిల్ 01 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని దివ్యాంగులకు సత్తుపల్లి ఆర్టీసీ వారి సౌజన్యంతో తల్లాడ లైన్స్ క్లబ్ వారు రైతు వేదిక నందు ఉచితంగా అందజేశారు. లైన్స్ క్లబ్ సభ్యులు ద్వారా విష్ణు మోహన్ రావు, లైన్స్ క్లబ్ వారి ఆర్థిక సహాయంతో సుమారు 150 మందికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు మొదలగువారు పాల్గొన్నారు.




## పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం

**తల్లాడ ఏప్రిల్ 01 (విజయం న్యూస్)**

తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి శనివారం ప్రారంభించారు. ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, ఈవో ఉమాతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటా డుతూ ఎండాకాలంలో దాహార్తి నిమిత్తం ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు దీన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, వీడీసి చైర్మన్ దగ్గులు శ్రీనివాసరెడ్డి, నాయకులు పొట్టేటి జనార్దన్ రెడ్డి, వార్డ్ మెంబర్ అనంత రాములు. తెళ్ళూరి రఘు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ఎదుర్కోలేకే ప్రధాని మోదీ కుట్ర

### దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది

### తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్

**తల్లాడ ఏప్రిల్ 01 (విజయం న్యూస్)**



రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర ప్రజల స్పందన చూసి బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని రాష్ట్రంలో కేసీఆర్, దేశంలో మోదీ రాచరిక పాలన చేస్తున్నారని, మోదీ రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని వాటికున్న స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారని తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్ ఆరోపించారు. దేశప్రజలు అన్నీ గమనిస్తున్నారని నియంతృత్వాన్ని గద్దె దింపడం ఖాయమని అన్నారు. మీడియా సోదరులు వాస్తవాలని ప్రజలకు తెలియపరచి ప్రజా స్వామ్యాన్ని కాపాడటంలో తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. మాయ మాటలు చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపి అదాని, అంబానీల ఆస్తులు పెంచే పనిలో నిమగ్నమైందని, దానికి అడ్డుగా వస్తున్నాడనే కారణంతో రాహుల్ గాంధీని కక్షపూరితంగా పార్లమెంట్ లోకి రాకుండా సభ్యత్వం రద్దు చేయించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సృష్టించిన జాతి సంపదను మోదీ తన స్నేహితులకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నియంతకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణ రావు ,గొల్లగూడెం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు,టౌన్ అధ్యక్షులు నాగిరెడ్డి,దుగ్గిదేవర కృష్ణయ్య ,షేక్ జమాల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ల వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ అధ్యక్షులు అంజయ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఐఎఫ్‌టీయు తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

### ఐఎఫ్‌టియు ఏరియా అధ్యక్షులు మంగీలాల్

**మణుగూరు ఏప్రిల్ 1 (విజయం న్యూస్)**

ఏప్రిల్ 2,3 తేదీలలో కొత్తగూడెం లో జరగనున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సింగరేణి కార్మికులు అన్ని విభాగాల శ్రమజీవులు మహాసభలలో పాల్గొనాలని కార్మిక చట్టాల కుదింపు తో పాటు నేడు కార్మిక వర్గంపై జరుగుతున్న అనేక రకాల దాడులపై శ్రమ దోపిడీపై మహాసభలలో చర్చించి, సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించు కునేందుకు శ్రామికులకు అండగా నిలిచేందుకు ఈ రెండు రోజుల మహాసభలు ఎంతగానో దోహదపడతాయని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ అన్నారు, శనివారం ఉదయం ఓసి 4లో జరిగిన కాంటాక్ట్ కార్మికుల గ్రూప్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడినా డొక్కాడని స్థితిలో కాంటాక్ట్ కార్మికుల ఆర్థిక స్థితిగతులు ఏర్పడ్డా యని ఆకాశాన్నంటిన నిత్యవసర వస్తువులతో కుటుంబం గడవడమే గగనం అయిపోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన షెడ్యూల్ ఏరియా జీవో నెంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని కోరారు,మహాసభల విజయవంతానికి ఏరియాలో అన్ని గనులు డిపార్ట్మెంట్లలో కూడా కరపత్రాలు పోస్టర్లు గ్రూప్ మీటింగ్ ద్వారా రాష్ట్ర జిల్లా స్థానిక నాయకత్వంతో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎం కృష్ణ, పి వెంకటేశ్వర్లు, పి రాజు, ఎం రామారావు, ఏ మల్లికార్జున్, ఏ శంకర్, సిహెచ్ శంకర్, కే జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## వేసవి నేపథ్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ..

**- పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన పీకే ఓసి యాజమాన్యం**

**మణుగూరు ఏప్రిల్ 1 (విజయం న్యూస్)**

వేసవి ప్రారంభం నేపథ్యంలో సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ మణుగూరు ఏరియా ఓసి 2 లో ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని పీకే ఓసి యాజమాన్యం శనివారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు పీకే ఓసీ ప్రాజెక్ట్ మేనేజర్ మాలోత్ రాముడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి ఉద్యోగుల దాహార్తిని తీర్చేందుకు నాణ్యమైన మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమానికి ప్రారంభిస్తున్నామని ఉద్యోగులు సద్వినియోగ పరచుకోవాలని కోరారు అలాగే వేసవికాలం కార్మికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పలు ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసి 2 ఎస్ ఓ ఎం దందమూడి రాంబాబు, ఎం లింగబాబు, జి శంకర్, నాగేంద్ర,ఇంజనీర్లు దాసరి రాజశేఖర్, దావులూరి శ్రీనివాస్, పి సాయినాథ్, సీనియర్ పీ వో ఎండి మదార్ సాహెబ్, గుర్తింపు సంఘం నాయకులు చిట్టి వెంకటేశ్వర్ రెడ్డి, సిహెచ్ అశోక్, ఎండి ముజాహిద్, పూనెం కాంతారావు, చెరుకు వెంకటేశ్వర్లు,రాము తదితరులు పాల్గొన్నారు.

